23న అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-రాచర్ల : రాష్ట్రంలో గ్రామ పంచాయతీ సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి ఈ నెల 23న విజయవాడలో నిర్వహించనున్న అఖిలపక్ష సమావేశానికి హాజరు కావాలని కోరుతూ విజయవాడలో వివిధ రాజకీయ పార్టీల నేతలను ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర నాయకులు కలిశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, ఏపీ పీసీసీ అధ్యక్షుడిగా గిడుగు రుద్రరాజు, జై భీమ్ భారత్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్‌లకు ఆహ్వానాలు అందించారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బివి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్, పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు పి. ప్రతాప్ రెడ్డి తదితరులు ఆహ్వానాలు అందించినవారిలో ఉన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

అర్హులందరికీ పింఛన్లు : ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-బేస్తవారిపేట : అర్హులైన ప్రతి ఒక్కరికి ఫింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన నూతన ఫింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమల్లోకి తీసుకురావడం జరిగిందని, ప్రతి పేదవాడు సుఖ సంతోషాలతో ఉండేలా చూడడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాబోయే 2024 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బలపరిచి తిరిగి అధికారంలోకి తీసుకురావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జడ్పీటీసీ బండ్లమూడి వెంకటరాజు, వైస్ ఎంపీపీ డి.ఖాజామియా, ఎంపీడీఓ చెన్నకేశవరెడ్డి, పలువురు అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలకు బెంచీలు బహూకరణ

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం బొడ్డువారిపల్లి గ్రామంలోని ఎంపీ యూపీఎస్ పాఠశాలకు బుధవారం మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, వైసీపీ నాయకులు కామూరి రమణారెడ్డి సహకారంతో లక్ష 15వేల రూపాయలు విలువ చేసే 20 బెంచ్‌లను ఎంపీపీ అమూల్య చేతుల మీదుగా పాఠశాలకు అందజేశారు. విద్యార్థులు చదువుకునేందుకు సౌకర్యార్థం ఈ బెంచీలు పాఠశాలకు బహూకరించినట్లు ఎంపీపీ అమూల్య తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ కాశమ్మ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు పెన్షన్ల అందజేత

విశాలాంధ్ర-తర్లుపాడు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సామాజిక పెన్షన్ లబ్ధిదారులకు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం 250 రూపాయలు పెంచి మొత్తం ఒక్కొక్క లబ్ధిదారునికి 2750 రూపాయలచొప్పున ప్రతిఅవ్వ, తాతలకు రాష్ట్రవ్యాప్తంగా అందజేయడం జరుగుతుంది. అందులో భాగంగా మండల కేంద్రమైన తర్లుపాడులో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో లబ్ధిదారులకువారి ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్‌లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు సూరెడ్డి రామ సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ పల్లెపోగు వరాలు, ఎంపీటీసీ-1 వన్నె బోయిన అంకమ్మ, వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీధర్‌రెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

బత్తులకు ప్రమోషన్

రాష్ట్ర వైద్యవిభాగం అధ్యక్షునిగా ఎంపిక

విశాలాంధ్ర-శింగరాయకొండ : శింగరాయకొండకు చెందిన ప్రముఖ వైద్యులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డికి ప్రమోషన్ లభించింది. ఇప్పటి వరకు ప్రకాశం జిల్లా వైద్యవిభాగం అధ్యక్షునిగా పనిచేసిన ఆయనను రాష్ట్ర వైఎస్ఆర్‌సిపి వైద్యవిభాగం అధ్యక్షునిగా ఎంపిక చేస్తూ జగన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్రపార్టీ కార్యాలయం నుండి బుధవారం ఆదేశాలు మంజూరు అయ్యారు. అశోక్‌కుమార్‌రెడ్డి ఎంపిక పట్ల కొండెపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబుతో సహా పలువురు పార్టీ నాయకులు హర్షం ప్రకటించారు.

ఇంటి నిర్మాణాలకు లబ్ధిదారులకు రూ.5 లక్షలు కేటాయించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : జగనన్న కాలనీలకు ఐదు లక్షలు కేటాయించాలని జిల్లా సీపీఐ కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని పూలసుబ్బయ్య శాంతి భవనంలో జరిగిన నియోజకవర్గ సీపీఐ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న గృహ లబ్ధిదారులకు లక్షా 80 వేల రూపాయలు ప్రభుత్వం కేటాయించిందని ఈ డబ్బులు ఇళ్లు కట్టుబడికి కూడా సరిపోవని, కేరళ రాష్ట్రంలో రూ.4.80 లక్షలు, తమిళ నాడులో 4.80 లక్షలు గృహ నిర్మాణాలకు ఇస్తున్నారని అదే విధంగా మన రాష్ట్రంలో కూడా గృహ నిర్మాణాలకు ఐదు లక్షలు కేటాయించాలని ఆయన అన్నారు. జగనన్న ఇళ్ల లబ్ధిదారులు, టిడ్కో లబ్ధిదారులందరిని కలుపుకొని ఒక సదస్సు ఏర్పాటు చేస్తామని, ఫిబ్రవరి 6వ తేదీన జరిగే ప్రతి ఈ సదస్సుకు జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుంచి 200 మందికిపైగా హాజరు కావాలని అన్నారు. అనంతరం విజయవాడలో 22వ తేదీన జరిగే రాష్ట్రస్థాయి సదస్సుకు ప్రతి నియోజకవర్గం నుంచి 50 మందికి పైగా హాజరు కావాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ నెలలో విజయవాడలో జరిగిన జాతీయ మహాసభల్లో పాల్గొన్న నాయకులు గ్రామస్థాయి నుంచి పార్టీ సభ్యత్వాలు పెంచి పార్టీని బలోపేతం చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా జనవరి 25వ తేదీ నాటికి సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఈ సభ్యత్వం దేశవ్యాప్తంగా పది లక్షలకు పైగా పెంచాలని జాతీయ నాయకులు అన్నారని పేర్కొన్నారు. కనిగిరిలో ట్రిపుల్ ఐటిని, ఒంగోలులో యూనివర్శిటీని, మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌ను త్వరితగతిన ప్రారంభించాలని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తుందని దీంతో ప్రజలందరికీ నష్టం కలుగుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని అన్నారు. మళ్లీ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజల పరిస్థితి దీనాతి దీనంగా తయారవుతుందని అన్నారు. విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు నినాదంతో మార్కాపురం, ఒంగోలులో సామూహిక నిరాహారదీక్షలు నిర్వహించాలని జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపునిచ్చారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి అందె నాసరయ్య మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయిన వెంటనే కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని వారి జీతం నెలకు రూ.26 వేల వరకు ఇస్తానని హామీ ఇచ్చి మాట తప్పారని అన్నారు. పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభించి 22 సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటకి పూర్తి కాలేదని అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో ఒక టన్నెల్ పూర్తి చేశారని, రెండవ టన్నెల్ జగన్ ముఖ్య మంత్రి అయిన సంవత్సరానికే పూర్తి చేస్తానని హామీ ఇచ్చి ఇప్పటికీ పూర్తి చేయలేదన్నారు.

అసంపూర్తిగా ఉన్న జగనన్న గృహాలను పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరావు, పట్టణ కార్యదర్శి చిత్తారి పెద్దన్న, ఏఐటీయూసీ నాయకులు ఎస్‌కె కాశిం, నియోజకవర్గంలోని కార్యకర్తలు పాల్గొన్నారు.

నవరత్నాలతో అన్ని వర్గాలకు లబ్ధి

ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : నవరత్నాల పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరిందని మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఎగురాళ్లపాడు పంచాయతీలో గల కొత్తపల్లి ఎస్సీ కాలనీలలో రెండవ రోజు బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు 95 శాతం ఎన్నికల హామీలను అమలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని గుర్తు చేశారు. రానున్న ఎన్నికలలో మరల జగనన్నను సీఎంగా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా గడపగడప తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సమస్య ఏమైనా ఉంటే తమ దృష్టికి తెచ్చినట్లయితే వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు.

రేపు ఒంగోలులో వీరసింహారెడ్డి ప్రీ రిలీజ్ ఈవెంట్

- హాజరుకానున్న హీరో బాలకృష్ణ, హీరోయిన్ శృతిహాసన్, డైరెక్టర్ మలినేని గోపిచంద్
- చివరి నిమిషంలో వేదిక స్థలం మార్పు

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న శ్రేయాస్ మీడియా ప్రతినిధి

విశాలాంధ్ర-ఒంగోలు : బాలకృష్ణ నటించిన వీరసింహారెడ్డి చిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఈనెల 6న ఒంగోలులో నిర్వహిస్తున్నట్లు శ్రేయాస్ ఈవెంట్ ప్రతినిధి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక ఎబిఎం గ్రౌండ్ ఆవరణంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒంగోలు నగరంలో ఇప్పటి వరకు పెద్ద హీరోల సినిమా ఈవెంట్‌లు జరగలేదని, ఈ ఈవెంట్ భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాదాపు 25వేల మంది ప్రేక్షకుల అంచనాలతో నిర్వహిస్తున్న ఈ ఈవెంట్‌కు హీరో బాలకృష్ణ, హీరోయిన్ శృతిహాసన్‌తో పాటుగా సినిమా డైరెక్టర్ మలినేని గోపిచంద్ హాజరు కానున్నట్లు తెలిపారు. సాయంత్రం ఆరుగంటలకు ప్రారంభమై 9:30 నిమిషాల నిడివితో ఈవెంట్‌ను ప్లాన్ చేశామన్నారు. ఈవెంట్‌లో సంగీత దర్శకులు తమన్‌తోపాటుగా శివమణితో పాటుగా పలువురు సినీ గాయకులు హాజరవుతారని, వీరి కార్యక్రమం దాదాపు 45 నిమిషాల పాటు ఉండేలా ప్లాన్ చేశాన్నారు. బాలకృష్ణ ఒంగోలుకు హెలికాప్టర్‌లో చేరుకుంటారన్నారు. అక్కడ నుండి నేరుగా వేదిక వద్దకు వస్తారన్నారు. ఈవెంట్‌కు చిన్నారులను, ముసలివారిని తీసుకురాకపోవటమే మంచిదని పేర్కొన్నారు. పోలీస్ వారి సూచనల మేరకు వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. ఈవెంట్‌కు ప్రేక్షకులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈవెంట్‌కు సంబంధించిన ప్రవేశ పాస్‌లు గ్రౌండ్ వద్ద గురువారం నుండి ఇవ్వనున్నట్లు వివరించారు.

వేదిక స్థలం మార్పు

బాలకృష్ణ సినిమా వీరసింహారెడ్డి ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు కేవలం ఒంగోలు పరిసర ప్రాంతాల నుండే కాకుండా జిల్లా మొత్తం నుండి, ఇతర జిల్లాల నుండి భారీ ఎత్తున అభిమానులు హాజరయ్యే అవకాశం వున్నందున ఎబిఎం గ్రౌండ్ సరిపోదని, వేదికను వేరే ప్రాంతంలో మార్పు చేసుకోవాలని పోలీసు అధికారులు పేర్కొనటంతో వేదికను వేరే ప్రాంతానికి తరలించనున్నట్లు శ్రేయాస్ ఈవెంట్ ప్రతినిధులు పేర్కొన్నారు. పూర్తి వివరాలను గురువారం తెలియపరుస్తామని వివరించారు. జగన్మోహన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది.

అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

ఎమ్మెల్యే అన్నా రాంబాబు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని శాసన సభ్యులు అన్నా రాంబాబు అన్నారు. స్థానిక ఎంపీడీఓ సమావేశమందిరంలో బుధవారం ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పలు శాఖల పనితీరుపై సర్పంచులు పలు ఆరోపణలు చేశారు. తుఫాను ప్రభావంతో విద్యుత్ స్తంభాలు కొన్ని చోట్ల విరిగిపడ్డాయని వాటి స్థానంలో స్తంభాల ఏర్పాటుకు ఏం చర్యలు తీసుకున్నారని విద్యుత్ శాఖధికారులను ప్రశ్నించారు. ప్రజలకు పంపిణీ చేసే డోర్ డెలివరీ వాహనాలు సక్రమంగా పంపిణీ చేయడం లేదని, లబ్ధిదారుల నుండి వేలిముద్ర లేపించుకొని బియ్యం పంపిణీ చేయకుండా నల్ల బజారుకు తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఏం చర్యలు తీసుకున్నారని అక్కపల్లె సర్పంచ్ సోరెడ్డి మోహన్‌రెడ్డి, పిటికాయగుల్ల ఎంపిటిసి సభ్యుడు మల్లెల శేఖర్‌రెడ్డి మరి కొందరు సభ్యులు డిప్యూటీ తాసిల్దార్ జితేంద్రను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంపై పంచాయతీ రాజ్, హౌసింగ్, ఆర్అండ్ బీ, రెవిన్యూ, గ్రామ సచివాలయ సిబ్బందితో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఏడు సచివాలయాల గ్రామాల పరిధిలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఎన్ని పరిష్కరించారో చెప్పాలన్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించకపోతే ఎవరైనా ఉపేక్షించేది లేదని అధికారులను పరోక్షంగా హెచ్చరించారు. సమా వేశంలో జడ్పీటీసీ బండ్లమూడి వెంకట రాజు, ఇంచార్జి ఎంపీడీఓ శ్రీని వాసనాయక్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై..బాలినేని చర్చకు సిద్ధమా?

- సవాల్ విసిరిన దామచర్ల
- కొత్తపట్నం బ్రిడ్జి వద్ద టీడీపీ నిరసన

నిరసన తెలుపుతున్న దామచర్ల తదితరులు

విశాలాంధ్ర-ఒంగోలు : కొత్తపట్నం మండలం ఎవరి హయాం లో అభివృద్ధి చెందిందో చర్చకు సిద్ధమా అని ఎమ్మెల్యే బాలినేనికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే దామచర్ల సవాల్ విసిరారు. ఒంగోలు నియోజక వర్గం కొత్తపట్నం మండలంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా కొత్తపట్నం పంచాయతీలో గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో రూ.14కోట్లతో మంజూరు చేసి రూ.80శాతం పనులు పూర్తి చేసిన బకింక్ హామ్ కెనాల్ బ్రిడ్జిను 4 సంవత్సరాలు "గడుస్తున్నా పూర్తి చేయనందుకు నిరసన తెలిపారు. నిరసన కార్యక్రమంలో ముందుగా బ్రిడ్జి వద్దకు నాయుకులు మరియు కార్య కర్తలతో కలిసి చేరుకున్న తదుపరి వచ్చే ప్రయాణికులతో కాసేపు మాట్లాడారు. మరియు ఆటో డ్రైవర్స్‌కు, బస్సు డ్రైవర్స్‌కు ఇన్ని రోజులు ఈ రోడ్డులో వాహనాలు నడిపినందుకు వారికి రోజా పూలు అందజేసి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ ఈ కొత్తపట్నం మండలానికి నేను ఎక్కువ అభివృద్ధి చేసానో లేక తను ఈ ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఏమి చేసాడో ఏ గుడిలో ప్రమాణకి ఐనా నేను సిద్ధమన్నారు. నియోజకవర్గంలో సుమా రుగా 8 మేజర్ బ్రిడ్జిల నిర్మాణంకు 45కోట్లతో మంజూరు చేపించి 7 మేజర్ బ్రిడ్జ్‌ని 2019లోపు పూర్తి చేయడం జరిగిందన్నారు. బకింగ్ కెనాల్ బ్రిడ్జ్‌కి కోసం రూ. 14కోట్లతో నిధులు మంజూరు చేపించి 80% పనులు చేశామన్నారు. ఈ 20శాతం పనులు చేయడానికి చేత కాదు గాని బాలినేని, తన మీద అవినీతి ఆరోపణలు చేయటం దుర్మార్గమన్నారు. తాను ఎక్కడ అవినీతి చేసానో నిరూపించలేక, వ్యక్తిగతం మీద మాట్లాడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. బాలినేని, బాలినేని కొడుకు చేసిన అవినీతి చిట్టా ఈ ఒంగోలు నియోజకవర్గం ప్రజల అందరికి తెలుసు నేను కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ద్వారాబాకుల శ్రీనివాసరెడ్డి, వైవీ సుబ్బారావు, జంపాని రామచంద్ర గౌడ్,గెనం సుబ్బారావు, బలగాని వెంకటేశ్వర్లు, నాలం నర్సమ్మ, సింగిరి శ్రీను, పోలయ్య,కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, రావుల పద్మజ, ఆళ్ల వెంకట రత్నం, కుసుమకుమారి, చుండి శ్యాము, గుర్రాల రాజవిమాల్,మేడ సుబ్బారావు, పసుపులేటి సునీతా, పావని, నాగేంద్రమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దాసరి హత్య కేసులో రూ.8.25 లక్షల రిలీఫ్

- ఎస్సీ ఎస్టీ నెలవారి స్పెషల్ పెన్షన్ మంజూరు
- దళిత నేత నీలం నాగేంద్రరావు వెల్లడి



విశాలాంధ్ర-ఒంగోలు : ఇతర కులాల చే హత్య చేయబడ్డ దాసరి వెంకటరమణ భార్య నారాయణమ్మకు దళిత నేత నీలం నాగేంద్ర కృషితో రూ.8.25 లక్షలు రిలీఫ్ మరియు సెంట్రల్ గవర్నమెంట్ డిఏ తో కూడిన స్పెషల్ ఎస్సీ ఎస్టీ స్పెషల్ పెన్షన్ రూ.5వేలు ప్రభుత్వం మంజూరు అయినట్లు దళిత నేత నీలం నాగేంద్రరావు తెలిపారు. స్థానిక సంస్థల కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. నీలం మాట్లాడుతూ సిఎస్‌పురం మండలం ఏగున్నాం పురం గ్రామానికి చెందిన దాసరి వెంకట రమణను అదే గ్రామానికి చెందిన బీసీ కులస్తులు కొందరు గత సంవత్సరం జూలై మూడో తేదీన దారి కాశి హత్య చేశారు శవాన్ని మోటార్ సైకిల్ ఆనవాళ్ళు లేకుండా హత్య చేశారన్నారు. దాసరి వెంకటరమణ సామాజిక కార్యకర్తగా సిఎస్‌పురం మండలంలో దళిత సమస్యలపై చురుగ్గా పనిచేస్తూ ఉంటాడన్నారు. ఈ క్రమంలో భూ సమస్యల మీద ఉపాధి హామీ అక్రమాల మీద అధికారులకి ఫిర్యాదులు చేయడం బాధితులకు అండగా నిలబడటం కొందరికి కంటగింపయిందన్నారు. దాసరి వెంకటరమణను తమ దారికి అడ్డు రాకుండా అంతం చేయాలని కొందరు కుట్రపన్నారన్నారు. పక్క గ్రామం నుండి రేషన్ బియ్యం తెచ్చుకుంటున్న దాసరి వెంకటరమణ ను దారి కాసి బండరాలతో కొట్టి హత్య చేశారన్నారు. శవాన్ని మోటార్ సైకిల్ ను కూడా ఆనవాళ్లు లేకుండా చేశారన్నారు. దాసరి వెంకట రమణ హత్య విషయం సి ఎస్ పురానికి చెందిన కొందరు దళిత నేత నీలం నాగేంద్రరావు కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు కేస్ మాఫీ చేయాలని చూస్తున్నారని న్యాయం చేయాలని కోరారన్నారు. అంతట నీలం నాగేంద్రరావు హుటాహుటిన ఏగునాపురం వెళ్లారు దాసరి వెంకటరమణ హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు మృతదేహం ఉంచిన కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి శవాన్ని పరిశీలించారు. తర్వాత దగ్గరుండి పామూరు సిఐ సిఎస్పురం ఎస్సై హత్య గురించి మాట్లాడారు. అనంతరం దర్శి డిఎస్పి నారాయణస్వామి రెడ్డితో హత్య జరిగిన తీరు హంతకుల అరెస్టుపై నీలం మాట్లాడారు ఎట్టకేలకు ఈ కేసులో హంతకులని అరెస్టు చేశారు. వెంకటరమణ హత్యపై ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు నీలం నాగేంద్రరావు ఫిర్యాదు చేశారు. ఎస్పీ మల్లికా గార్గ్ రిపోర్ట్ మేరకు దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్ మేరకు దాసరి వెంకటరమణ భార్య నారాయణమ్మకు రూ.9.25లక్షలు రిలీఫ్ మరియు ఎస్సీ ఎస్టీ స్పెషల్ పెన్షన్ మంజూరైనై త్వరలో దాసరి వెంకటరమణ కుమారుడు తిరుపతిరావుకు ప్రభుత్వ ఉద్యోగం మంజూరు చేస్తామని దళిత నేత నీలం నాగేంద్ర వెంకటరమణ కుటుంబ సభ్యులకు తెలిపారు.

'బెల్ట్' తీసే వారేరి..?

- ఒక్కో గ్రామంలో అధిక సంఖ్యలో బెల్ట్ షాపులు
- మండలంలో జోరుగా మద్యం అమ్మకాలు
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ పోలీస్ శాఖలు

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలో మంచినీళ్లు దొరకని గ్రామాలైన ఉన్నాయేమో కానీ మద్యం దొరకని గ్రామాలు భూతద్దంలో వెతికిన కనబడని పరిస్థితి. మండలంలో మద్యం ఏరులై పారుతుంది. గ్రామాల్లో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. వీరికి అధికారుల అండదండలు పుష్కలంగా ఉంటుండడంతో పట్టించుకునే నాథుడే లేకపోవడంతో అక్రమ మద్యం వ్యాపారం గ్రామాల్లో మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. మండలంలో రెండు ప్రభుత్వ మద్యం దుకాణాలు ఉన్నాయి అయితే ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యలో బెల్ట్ షాపులు అక్రమంగా నిర్వహిస్తుండడంతో ప్రజారోగ్యం గుల్లవుతుంది.

బడ్డీ కొట్లు కిరాణా షాపుల్లో మద్యం అమ్మకాలు : బడ్డీ కొట్లు కిరాణా షాపులలో అక్రమ మద్యం అధికంగా లభిస్తున్నట్లు సమాచారం. ఒక్కో క్వార్టర్ సీసాపై అదనంగా రూ 50 రూపాయలు వసూలు చేసి అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ఫ్లోరైడ్ పీడిత నియోజకవర్గంలో మంచినీళ్ల కంటే మద్యం పుష్కలంగా దొరుకుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

తెల్లవారకముందే మందే : ఇది ఇలా ఉండగా ఉదయాన్నే పొలం పనులకు వెళ్లే రైతన్నలు వ్యాపారాలకు వెళ్లేవాళ్లు ఇతరులు ఇంట్లోనూ టీ బంకుల్లోనూ టీ తాగి తమ తమ పనులు నిమిత్తం వెళ్లేవారు కానీ పరిస్థితికి భిన్నంగా టీ బంకుల కంటే తెల్లవారు జామునుండే మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. దీంతో మద్యం తాగి పనులకు వెళుతున్న తీరు మండలంలో కనబడుతుందని మహిళలు వాపోతున్నారు.

అధిక ధర వసూలు : బెల్ట్ షాప్ నిర్వాహకులు ఒక క్వార్టర్ సీసా పై అదనంగా రూ.50 పైనే వసూలు చేస్తున్నారంటే మండలంలో బెల్ట్ షాపులు ఏ మేరకు విస్తరించి ఉన్నాయో ఇట్టే అర్థమవుతుంది. ప్రభుత్వ మద్యం దుకాణాలలో పనిచేసే సేల్స్ మెన్లు అడిగిన కాడికి మద్యం విక్రయిస్తుండడంతో బెల్ట్ షాప్ నిర్వాహకుల వ్యాపారానికి అడ్డు అదుపు లేకుండా పోతుంది.

మామూళ్ల మత్తులో ఎక్సైజ్ పోలీస్ శాఖ అధికారులు : బెల్ట్ షాపులు అధికంగా నిర్వహిస్తున్న గ్రామాలలో అపరిచిత వ్యక్తుల సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీస్ శాఖ అధికారులు బెల్ట్ షాపు నిర్వాహకులపై దాడులు చేసి కేసులు నమోదు చేయకుండా మార్గమధ్యంలోనే బేరాలు కుదుర్చుకొని బెల్ట్ షాప్ నిర్వాహకులను వదిలేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. మీడియాకు సమాచారం దొరికినప్పుడే కేసులు నమోదు చేస్తూ మిగతా సందర్భాలలో కేసులు నమోదు చేయకుండా వదిలేస్తుండడంతో బెల్ట్ షాప్ నిర్వాహకులు అధికారుల తీరును చనువుగా తీసుకొని దందాను కొనసాగిస్తూనే ఉన్నారు సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని గ్రామాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అప్రజాస్వామిక జీవో 1ని రద్దు చేయాలి

టీడీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నూకసాని

విశాలాంధ్ర-ఒంగోలు : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే జీవో నెం. 1 జారీ చేశారని తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలపై మాట్లాడే గొంతులను అణదొక్కేందుకే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.1ని జారీ చేసిందని నూకసాని తీవ్ర విమర్శలు చేశారు. నిరంకుశ నిర్ణయాలతో పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని నూకసాని అన్నారు. జీవో నెం.1 చీకటి జీవోగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. గతంలో ప్రభుత్వ వైఫల్యాలను పత్రికలు, మీడియా బయటపెడుతున్నాయనే కక్షతో జీవో నెం.2430 తెచ్చారని నూకసాని గుర్తు చేశారు. ఇప్పుడు ఏకంగా ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు నోరెత్తకుండా చేయాలనే ఉద్దేశ్యంతో జీవో నెం.1 తెచ్చారని విమర్శించారు. ప్రజలు, పత్రికలు, ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీయకూడదు, తప్పుల్ని ఎత్తి చూపకూడదు అనడం ప్రజాస్వామ్యాన్ని హరించడమేనని నూకసాని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడం దుర్మార్గమని అన్నారు. ఉద్యమం అనే మాట ఎంతో పవిత్రమైనదని, ప్రభుత్వ అన్యాయాలను, అవినీతిని, ప్రజా సమస్యలను ఎండగడుతూ ప్రజాస్వామ్యం ప్రజలకు కల్పించే హక్కుల సాధనకు ఆయుధంగా ఉన్న ఉద్యమాలను అణగదొక్కేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారని నూకసాని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు అసలు సభలే పెట్టకూడదు, సమావేశాలు నిర్వహించకూడదు అనేలా రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు విధించడం దుర్మార్గమన్నారు. రాజ్యాంగం కల్పించిన భావవ్యక్తీకరణ స్వేచ్ఛను కూడా హరించే విధంగా ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని నూకసాని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సభలు, సమావేశాలు, రోడ్ షోలకు ప్రజల నుంచి అశేషమైన ప్రజాదరణ వస్తుండడంతో చూసి ఓర్చుకోలేకే జీవో నెం.1తో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. ప్రజలకు అండగా నిలుస్తుందని నూకసాని బాలాజీ పునరుద్ఘాటించారు. అదేవిధంగా జీవో నెంబర్ 1 ని ప్రభుత్వం వెంటనే ఉప సంహరించుకోవాలని నూకసాని బాలాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శ్రీవారి సన్నిధిలో సర్పంచ్ కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకొని దాసరపల్లి సర్పంచ్ భవనం క ష్ణారెడ్డి, ప్రశాంతి మరియు వారి కుటుంబ సభ్యులు మంగళవారం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి మాట్లాడుతూ ముక్కోటి పర్వదినమున వెంకటేశ్వర స్వామి దర్శనం దొరకడం మహా అదృష్టముగా భావిస్తూ దర్శన భాగ్యం కలిగించిన కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు మరియు టీటీడీ పాలక మండల సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్‌కు భవనం కృష్ణారెడ్డి దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని బొడ్డువానిపల్లి గ్రామంలోని ఎంపియుపిఎస్ పాఠశాలలో బుధవారం ఎంపీపీ కామూరి అమూల్యచేతుల మీదుగా ఎనిమిదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కామూరి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ కాశమ్మ, పాల్గొన్నారు. ఎంపీపీ విద్యార్థులతో మాట్లాడుతూ సీఎం జగనన్న కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, పాల్గొన్నారు.

వలంటీర్ల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్

విశాలాంధ్ర-యద్దనపూడి : మండలంలోని ఖాళీగా ఉన్న వాలంటరీ పోస్టుల భర్తీకి ఎంపీడీవో కృష్ణకుమారి నోటిఫికేషన్ విడుదల చేశారు. అనంతవరంలో-1 యణమదల-2 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని 4 తేదీ నుండి 11వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 24 నుండి 27వ తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని, ఎంపికైన వారిని 30వ తేదీన సమాచారం ఇస్తామని, 31న వాలంటీర్‌గా విధుల్లో చేరవచ్చు అని అన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు పాకల విద్యార్థులు

విశాలాంధ్ర-సింగరాయకొండ : స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు పాకల హైస్కూల్ విద్యార్థులు ఇద్దరు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శివాజీ బుధవారం తెలిపారు. డిసెంబర్ 31తేదీన సింగరాయకొండ గవర్నమెంట్ బాలురు హైస్కూల్‌లో జరిగిన ఎంపిక పోటీలలో ప్రతిభ కనబరిచి యూ - 17 విభాగంలో 1)వాటుపల్లి.శ్రీను ,యూ -14 విభాగంలో 1)రేణుమాల.రాకేష్ లు స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు జనవరి 20 నుండి 22 వరకు , కర్నూలు జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారని పాఠశాలవ్యాయామ ఉపాధ్యాయుడు పిల్లి అజరత్తయ్య తెలిపారు. పాకల హై స్కూల్ విద్యార్థులు ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు,ఉపాధ్యాయులు . విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ఎమ్మెల్యే మద్దిశెట్టికి ఘన సన్మానం

విశాలాంధ్ర-తాళ్లూరు : దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోమవారం బుధవారం తాళ్లూరు మండలంలో పర్యటించారు. ఆయన మండల కేంద్రమైన తాళ్లూరులో నూతన పెన్షన్లు మంజూరైన వారికి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఎడమ కంటి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీవో కే.యుగకీర్తి శాలువా కప్పి బొకేతో ఘనంగా సన్మానిస్తూ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్, తాళ్లూరు మండల వైసీపీ ఇన్చార్జ్ మద్దిశెట్టి రవీంద్ర తదితరులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నవరత్నాలతో ప్రతి ఇంటా వెలుగులు

అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ బాచిన కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-బల్లికురవ : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలతో ప్రతి కుటుంబంలో వెలుగులు నింపుతున్నాయని శాపు నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొమ్మినేనివారి పాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, కరపత్రాలు పంపిణీ చేశారు. సంక్షేమ పథకాల అందుతున్న తీరును, వారి సమస్యలను ప్రజలను అడిగి తెలుసు కున్నారు. చైతన్య మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం మహిళల ఆర్థిక స్వావలంబన కోసం అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలే రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీరామరక్ష అని ప్రతిపక్షాలు వారి రాజకీయ స్వలాభం కోసం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా రాష్ట్ర ప్రజలంతా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి మరోసారి పట్టం కడతారు అన్నారు. గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం కోసం జగనన్న గ్రామాలలో జవాబుదారీతనంగా పనిచేసే సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారన్నారు.

ఈ కార్యక్రమంలో సంత మాగులూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ చింతల పేరయ్య, జడ్పిటిసి చింతల అంజలి శ్రీనివాస్, కొమ్మినేనివారిపాలెం పిఎసియస్ అధ్యక్షులు దర్శి రామకృష్ణయ్య, గ్రామ సర్పంచి యర్ర శాంతమ్మ, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, వైస్ ఎంపీపీ ఇప్పల వెంకటసుబ్బారెడ్డి, మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు టీ.నరేష్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్.శ్రీను వలి, ధూళిపాళ్ళ బులిరామయ్య, మక్కెన రామారావు, మేడ శివదుర్గ, కే.శంకర్‌రెడ్డి, దివ్య రామాంజ నేయులు, పంచాయతీ కార్యదర్శులు, సచివా లయ సిబ్బంది, పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన బెల్లంకొండ

విశాలాంధ్ర-రాచర్ల : జనసేన పార్టీ గిద్దలూరు నియోజకవర్గం ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు నియోజకవర్గ స్థాయిలో క్రికెట్టు టోర్నమెంట్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు లంక నరసింహారావు కాల్వ బాలరంగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయి బాబు మాట్లాడుతూ క్రీడలు మానసిక వుల్లసానికి దృఢత్వానికి తోడ్పడుతాయన్నారు. కావున క్రీడలు అందరు ఆడాలని కోరుకున్నారు. రాబోయే కాలంలో జనసేన పార్టీని పామ్ చేస్తే మండలానికి ఒక్క క్రీడ ప్రాంగణం ఏర్పాటు చెయ్యబడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అలిశెట్టి వెంకటేశ్వర్లు తిరుమలశెట్టి వెంకట్రావు లంక జనార్ధన్ గురు శేఖర్, కంభం మండల నాయకులు తాటిశెట్టి ప్రసాద్ పాల్గొన్నారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎటువంటి విద్వేషాలకు పోకుండా కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్వాహకులను కోరారు. ప్రతి కార్యక్రమాన్ని రాచర్ల మండల నాయకులు జనసైనికులు చాలా విస్తృతంగా కార్యక్రమంలు చేస్తున్నారని, ఇలాగే మీరు ప్రజల్లోకి బలంగా వెళ్లి మన పార్టీ ప్రతిష్టను పాలు పంచుకోవాలని మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు తెలిపారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం జగన్

ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి పేదలకు ఇచ్చిన మాట ప్రకారం మూడు వేల రూపాయలు పింఛన్ చేస్తానని మాట ఇచ్చి నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కుతుందని దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో బుధవారం నూతన పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ కుల మత రాజకీయాలకు అతీతంగా పింఛన్లు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికే మనమందరం రుణపడి ఉండాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో 32 లక్షల మందికి పింఛన్లు ఇస్తే వైకాపా ప్రభుత్వం 62 లక్షల మందికి పింఛన్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పేద ప్రజల పక్షపాతి మనకు ముఖ్య మంత్రిగా రావడం అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే కుసుమకుమారి, వైస్ ఎంపీపీ వేముల పద్మ జానకి రామయ్య, వైసీపీ సీనియర్ నాయకులు బిజ్జం వెంకటసుబ్బారెడ్డి, ముండ్లమూరు సొసైటీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరెడ్డి, దర్శి ఏఎంసీ డైరెక్టర్ జిల్లెలమూడి శివయ్య, సర్పంచులు చొప్పరపు వెంకటేశ్వర్లు, జనమాల నాగేంద్ర పిచ్చయ్య. వంగల పద్మావతి శ్రీనివాస్‌రెడ్డి, ఓగులూరీ రామాంజి. వేముల పద్మావతి శ్రీనివాసరావు. వైసీపీ యువ నాయకులు బైలడుగు కృష్ణ యాదవ్. దుగ్గినేని వెంకటేష్ బాబు. అనమలమురు సుజాత వెంకటరావు, మోసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛను హరిస్తున్న జీఓ

వీరభద్రాచారి

విశాలాంధ్ర-ఒంగోలు : రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులను హరించే విధంగా ఉన్న జీవో నంబర్ ఒకటిని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు,తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజక వర్గ శాసనమండలి అభ్యర్థి జి.వీరభద్రా చారి డిమాండ్ చేశారు.భుదవారం సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రంలో ఎలాంటి రోడ్ షోలు, బహిరంగ సమావేశాలు, ప్రజా సమూహ యాత్రలు రద్దు చేస్తూ ఆదేశాలు సరికాదని, ఇలాంటీ చర్యలు ద్వారానే ప్రస్తుత ప్రభుత్వ అధినేత తాను అధికారంలోకి వచ్చానన్నది మరవడం బాధాకరమన్నారు. తాను అధికారానికి రావడానికి ముందు ఉన్న ప్రభుత్వాలు ఇలాంటీ దుర్మార్గపు ఆలోచనలు చేస్తే ప్రజలకు చేరువ అయ్యేవారా? అని ప్రశ్నించారు. సంవత్సరాలు తరబడి అనేక యాత్రలు, రోడ్ షోలు,సభలు,సమావేశాలు నిర్వహించి ముఖ్యమంత్రి అయిన జగన్మోహన రెడ్డి అన్నీ మరచిపోయి ఇలాంటీ నియంతృత్వ చర్యలకు పాల్పడడం సరికాదన్నారు. ఈ జీవోను ఉపసంహరించుకోవాలని, లేనియెడల తగు మూల్యం చెల్లించుకుంటారని వీరభద్రాచారి పేర్కొన్నారు.

సచివాలయాన్ని సందర్శించిన ఎస్సై

విశాలాంధ్ర-పొన్నలూరు : పొన్నలూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ దాసరి రాజారావు మండలంలోని ఇప్పగుంట గ్రామ సచివాలయమును సందర్శించి అక్కడ పనిచేసే మహిళా పోలీస్ యొక్క పనితీరును సమీక్షించారు. అదేవిధంగా గ్రామ సచివాలయం లోని సిబ్బంది అందరితో మాట్లాడి ప్రజలకు దగ్గరగా ఉండి సేవ చేసే అవకాశం వారికి ఉన్నందున మంచి సేవలు అందించాలని కోరారు. గ్రామంలో పునర్ని ర్మాణంలో ఉన్న శివాలయంను

దర్శించుకుని అక్కడ సీసీ కెమెరాలు యొక్క పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఆ గ్రామ ప్రజల భద్రత విషయంలో కోరిన వెంటనే అదే గ్రామానికి చెందిన కోనంకి మాధవరావు ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను సందర్శించి వాటి పనితీరును తెలుసుకొని సదరు మాధవరావును అభినందించారు. అదేవిధంగా గ్రామ సచివాలయం పరిధిలోని చెడు నడత గల వారి యొక్క మరియు కొత్త వ్యక్తుల యొక్క సంచారము, వారి నడవడిక గురించి ఎప్పటికప్పుడు తెలియజేయాలని మహిళా పోలీస్‌కు సూచించారు. ఆ గ్రామ సచివాలయ మహిళా పోలీస్ అయిన దాసరి కోటేశ్వరమ్మ పనితీరును అభినందించారు.

ఉచిత వైద్యానికి బీఎన్‌వీ కృష్ణచైతన్య సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-కనిగిరి : ప్రముఖ గుండె నిపుణులు బిఎన్‌వీ కృష్ణ చైతన్య సేవలు ప్రశంసనీయమని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం కనిగిరి విజయ ల్యాబ్‌లో కృష్ణచైతన్యకు మదర్ సేవా సమితి ఆధ్వర్యంలో సన్మానించారు. ఒంగోలులో ప్రముఖ గుండె వైద్యునిగా సేవలందిస్తూ మదర్ సేవా సమితి నిర్వహించిన వైద్య శిబిరాలకు చేయూత ఇచ్చి, ఈ ప్రాంత రోగులకు ఉచితంగా వైద్య సహాయం చేసిన కృష్ణ చైతన్యను మదర్ సేవా సమితి సభ్యులు కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా వెనుకబడ్డ కనిగిరి ప్రాంతంలో గుండె జబ్బులతో బాధపడుతున్న రోగులకు మదర్ సేవా సమితి నిర్వహించే వైద్య శిబిరాలకు హాజరై తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మదర్ సేవాసమితి అధ్యక్షులు ఎస్ ఎన్ రసూల్, ప్రధాన కార్యదర్శి పసుపులేటి అరుణోధర్, న్యాయవాది షేక్ సుమైర్, కోమటికుంట్ల బాబురావు, షేక్ నాయబ్ రసూల్, ఈర్ల విజయరామరాజు, చెరుకూరి చిన్న కాశయ్య, ఆర్ఎంపీ డాక్టర్ డి చెంచులు, కోటిరెడ్డి, బొట్టు శీను, షేక్ అబ్దుల్ సమద్, విజయ ల్యాబ్ సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగుల చదువుకు రూ.90వేల ఆర్థికసాయం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రవాస భారతీయుడు రేడియన్స్ గ్రూప్ క్యాపిటల్ చైర్మన్ పుసులూరి భాస్కర్ దాతృత్వంతో సూర్యశ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాష ఆధ్వర్యంలో నలుగురు పేద దివ్యాంగ విద్యార్థులకు చదువు నిమిత్తం 90 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మండవ మురళీకృష్ణ తదితరులు అందజేశారు. మండవ మురళీకృష్ణ కార్యాలయంలో జరిగిన ఈ సేవా కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేషన్ డిఈడి చదువుకుంటున్న ఎస్ బ్రహ్మారెడ్డికి 30 వేలు, డీఎస్సీకి ప్రిపేర్ అవుతున్న ఎం నాగవాసుకు 20వేలు బ్యాంకు కోచింగ్ తీసుకుంటున్న కే రవి, టి యోబులకు చెరో 20వేలు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బల్లార్షా పేపర్ మిల్ మేనేజర్ జిబివి ప్రసాద్ హాజరై సూర్య శ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలని, సాటివారికి చేతనైనంత సహాయం అందించగలిగితే సమాజంలో ఎంతో మంది బాగుపడతారని ఆయన పేర్కొన్నారు. లక్షలాది రూపా యలను పేదవాళ్ల కోసం ఖర్చుచేస్తూ మానవత్వం చాటు కుంటున్న దాతలకు, నిర్వహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు. ట్రస్ట్ గౌరవ సలహాదారులు మండవ సుబ్బారావు, ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ భాష, తన్నీరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పటాన్ మహబూబ్ ఖాన్ హిందీపండిట్ గ్రేడ్ వన్ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం చేసి మరణించిన పటాన్ మహబూబ్ ఖాన్ 10వ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు మండల వైద్యాధికార బృందమైన డాక్టర్ జెవి సింధుజ, డాక్టర్ సిన్ను, డాక్టర్ ప్రతిభాలతో మరియు వైద్య సిబ్బంది చేతుల మీదుగా పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హిందీ పండిట్ కుమారుడు పటాన్ ఫిరోజ్ కాన్ మాట్లాడుతూ మా తండ్రి స్వర్గీయ మహబూబ్ ఖాన్ సారధ్యంలో ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పారన్నారు. వారిలో ప్రస్తుతం చాలా మంది ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు. ఆయన ఆశీస్సులతోనే మేము కూడా ఉన్నత స్థితికి ఎదిగామన్నారు. మార్కాపురంలో ఉన్న స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక వికలాంగ పిల్లలకు మధ్యాహ్న భోజనాలు కూడా శుక్రవారం ఏర్పాటు చేయడం జరగనుందన్నారు. ఈ కార్యక్రమంలో వారి మిత్రమండలి వైద్య సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

చీకటి లోకానికి చదువుల వెలుగు - బ్రెయిలీ లిపి

విశాలాంధ్ర-పుల్లలచెరువు :

ప్రపంచ బ్రెయిలీ లిపి దినోత్సవం సందర్భంగా భవిత సెంటర్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యులు అంకారావు ముఖ్య అతిథిగా పాల్గొని లూయిస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఫ్రెంచ్ విద్యావేత్త అయిన లూయిస్ 1809 లో జన్మించారు. తన నాల్గవ యేట ఓ ప్రమాదంలో చూపుతో పాటు రెండు కాళ్ళను కోల్పోయారు. కాళ్లు, కళ్ళు కోల్పోయిన లూయిస్ అధైర్య పడకుండ పారిస్‌లో అంధులకు చదువు చెప్పే ఓ పాఠశాలలో చేరి అక్కడ అంధులకు లావుగా ఎత్తుగా ఉండే అక్షరాలతో విద్యనభ్యసిస్తూ విద్యార్థిగా మంచి ప్రతిభను కనబరిచి అదే స్కూల్ లో 17 ఏళ్ల వయసులోనే ఉపాధ్యా యుడిగా చేరారు. అయితే తాను అంధుడిగా నేర్చుకున్న అక్షరాల కూర్పులో ఏదో లోపం ఉందని భావించిన లూయిస్ అంధులు లిపిని సులభంగా నేర్చుకునేలా పరిశోధనలు చేసి అక్షరాలను చుక్కల కూర్పుతో అంధులు గుర్తు పట్టేలా బ్రెయిలీ లిపిని కనుగొన్నారు. దీంతో కంటి చూపులేని వారు చదువుకోవడం మరింత సులభంగా మారింది. అప్పటి నుంచి ప్రపంచంలో అనేక పుస్తకాలను బ్రెయిలీ లిపిలో ముద్రిస్తున్నారు. అనేక పెద్ద పెద్ద గ్రంథాలు కూడా బ్రెయిలీ లిపిలో ముద్రించారు. ఇక యునెస్కో గుర్తింపు పొందిన ప్రాంతాల్లో బ్రెయిలీ లిపిలో సమాచారం ఉండడం తప్పని సరిచేసింది. ఈరోజు అంధులు చదువుకోవడానికి జ్ఞానం సంపాదించడానికి కారణమైన లూయిస్ కృషిని గుర్తిస్తూ వరల్డ్ బ్రెయిలీ డేగా జరుపు కుంటున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌టి లక్ష్మి, ఉపాధ్యాయురాలు సుబ్బాయమ్మ, కనక రత్నం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హమాలీ వర్కర్ల కూలీ రేట్లు పెంచండి

విశాలాంధ్ర-చీరాల : 2021డిసెంబర్ ముపై్పవ తేదీకి ఏపీ సివిల్ సప్లైస్ హమాలీ ముఠా వర్కర్స్ కూలీల రేట్లకు సంబంధించిన జీవో కాలపరిమితి అయిపోయిందని నేటి వరకు ప్రభుత్వం కూలీలకు సంబంధించిన కొత్త జీవో ఇంతవరకు ఇవ్వలేదని తక్షణమే ప్రభుత్వం కూలీలకు కొత్త రేట్లతో కూడిన జీవో విడుదల చేయాలని ఏపీ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాసి పైడయ్య అన్నారు. బుధవారం హమాలీ వర్కర్స్ యూనియన్, ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా ఎమ్మెల్యే పాయింట్ వద్ద కూలీ రేట్లు పెంచాలని నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాసి పైడయ్యా మాట్లాడుతూ ముఠా కార్మికుల కూలీల రేట్లకు సంబంధించిన జీవో కాలపరిమితి గత సంవత్సరానికి అయిపోయినప్పటికీ ప్రభుత్వం కొత్త కూలి రేట్లకు సంబంధించిన జీవో ఇవ్వలేదని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని ధరలు రెట్టింపు స్థాయిలో పెరిగిపోయాయని కూలీల రేట్లు మాత్రం పెరగలేదని అన్నారు. రెట్టింపు స్థాయిలో కూలిరేట్లు పెంచమని హమాలీ కూలీలు అడగట్లేదని చాలా న్యాయంగా పదహారు రూపాయలు మాత్రమే పెంచమని అడుగుతున్నామని అన్నారు. యాజ మాన్యం తక్షణమే హమాలీ వర్కర్ల రెట్లు పెంచి జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హమాలి కూలీలకు పీఎఫ్ కు సంబంధించిన స్లిప్ లను సకాలంలో అందజేయాలని, చీరాలలో సివిల్ సప్లైస్ పాయింట్ గోడౌన్కు సొంత భవనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మా పొలాలకు దారి ఇప్పించండి

తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

విశాలాంధ్ర-త్రిపురాంతకం : మా పొలలకు వెళ్ళే దారి ఇప్పించండి అంటూ సోమేపల్లి గ్రామస్థులు తహశీల్దార్ కిరణ్‌కు వినతిపత్రం అందించారు. అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు పొలాలకు వెళ్ళే రాస్తాను అక్రమించరని వారు తహసీల్దార్ వద్ద వాపోయారు. వారు ఆక్రమించుకొని అటువైపు వెళ్తే చంపుతామని బయపెడుతున్నట్లు వల్లెం కృష్ణమూర్తి అతనితో కొందరు వ్యక్తులు కిరణ్‌కు విన్నవించుకున్నారు. వారు అలా చేయడం వలన కొన్ని పొలం బీడు ఏర్పడుతుందని వారు వాపోయారు. పొలం వేసుకుంటే తప్ప జీవనం సాగదని వారు అంటున్నారు. ఇప్పటికీ అయినా అధికారులు స్పందించి తమ పొలాలకు రాస్తా ఇప్పించి పొలం సాగుకు సహకరించని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రామయ్య, వెంకట్, నాగయ్య, చెన్నకేశవులు, నాగమణి, పద్మ మరికొందరు ఉన్నారు.

మద్దిశెట్టిని కలిసిన ముస్లిం నాయకులు

విశాలాంధ్ర-తాళ్లూరు : దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్, తాళ్లూరు మండల వైసిపి ఇన్చార్జ్ మద్దిశెట్టి రవీంద్ర తదితరులు బుధవారం మండల కేంద్రమైన తాళ్లూరులో పర్యటించారు. ఈ సందర్భంగా తూర్పు గంగవరం గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లి ఆ వారిని కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. తదనంతరం తమ సమస్యలను గురించి ఆయన దృష్టికి తెచ్చారు. ఏపీ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు పెద్దపీట వేసి వారి అభివృద్ధికి పాటుపడుతుందని, అదేవిధంగా తాను కూడా ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఎడమ కంటి వెంకటేశ్వర రెడ్డి, ముస్లిం నాయకులు సయ్యద్ లతీఫ్, కన్నయ్య, కాలేషా, కరిముల్లా, హుస్సేన్ పాల్గొన్నారు.

దాతృత్వం చాటిన దద్దాల నారాయణ

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం పరిధిలోని నందన మారెళ్ళ ప్రాథమికోన్నత పాఠశాలలో వంటగది లేక ఆరు బయటనే వంట చేసే పరిస్థితి ఉండగా ఈ విషయాన్ని దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ హనుమంతునిపాడు మండలం జడ్పిటిసి దద్దాల నారాయణ తెలియజేయడంతో వెంటనే పాఠశాలలో వంటగది నిర్మాణానికి సహాయం అందించారు. వంటశాలను బుధవారం ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ దద్దాల శ్రీనివాసులు ప్రారంభించారు. దద్దాల శ్రీనివాసులు మాట్లాడుతూ పాఠశాలలో వంటశాల లేక ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకుని వెంటనే స్పందించి పాఠశాల వంటగదిని నిర్మాణానికి కృషిచేసిన దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దద్దాల నారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. వంటగది నిర్మాణానికి కృషిచేసిన దద్దాల నారాయణను విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యా యులు రామకృష్ణ, రమణ, సిబ్బంది ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

జనసేన గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-చీరాల : చీరాల జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనవరి పన్నెండవ తేదీన మన యువత మన భవిత భారీ బహిరంగ సభను శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జరుగుతున్న నేపథ్యంలో గోడ పత్రికను ఆవిష్కరించిన ఉమ్మడి ప్రకాశం, బాపట్ల జిల్లాల కార్యదర్శి గూడూరి శివరామ ప్రసాద్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో మన యువత మన భవిత కార్యక్రమంలో జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కళ్యాణ్ యువతనుద్దేశించి అమూల్యమైన సందేశం ఇవ్వనున్నారు. ఈ సభకు యువత భారీఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని భావితరాలకు మేలుకొలుపుగా ఉత్తరాంధ్ర వలసలు, విద్యా, వైద్యం, నిరుద్యోగ సమస్యలు, పర్యావరణ సమతుల్యం, భావితరాల భద్రత లక్ష్యంగా సభ జరుగుతుందని చెప్పారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యక్రమ కో ఆర్డినేటర్ పాలవలస శ్రీనివాస్, జనసేన పార్టీ యువనాయకులు గోకుల్ కిరణ్, ఎరిచర్ల అశోక్ కుమార్, పాల్గొన్నారు.

క్యాబేజీ పంటను పరిశీలించిన ఏఓ

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండల కేంద్రమైన పెద్దరవీడు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి బుజ్జి బాయి క్యాబేజి పంటని పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా క్యాబేజీలో లద్దెపురుగు ఉనికిని గమనించారు. దీని నివారణకు ప్రోక్లెయిమ్ 100గ్రాములు లేదా కోరాజిన్ 70ఎంఎల్ లేదా తవుడు 10 కేజీలు బెల్లం 2 కేజీలు క్లోరిపైరిపాస్ 1 లీటర్ కలిపి ఉండలు లాగా చేసుకొని సాయంత్రం సమయంలో పొలంలో వేసుకోవాలి అని ఆమె తెలియజేసారు. అలాగే పంట మార్పిడి కూడా చేసుకోవాలి అని ఆమె తెలియజేసారు. ఎప్పుడు ఒకేరకమైనపంట వేసుకోకూడదు అని ఆమె చూచించారు. గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఆదిలక్ష్మి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, కాసు వెంకటరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

జీవో నంబర్ 1ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రోడ్డెక్కి ప్రదర్శనలు, ధర్నాలు, సభలు ద్వారా తమ నిరసనను తెలియజేసే ప్రజాస్వామిక హక్కును కాలరాస్తూ జీవో నెంబర్ 1ని తీసుకురావడం అప్రజాస్వామికమనీ, ప్రజల గొంతును నొక్కి వేయడమేననీ, ఈ జీవో నెంబర్ 1ని వెంటనే రద్దు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి డివిఎన్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం, కార్మిక వర్గం, విద్యార్థి-యువకులు మరొకవైపున ఉద్యోగులు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకి వ్యతిరేకంగా, తమ సమస్యల పరిష్కారం కోసం, చట్టబద్ధ హక్కుల సాధనకై నిరంతరాయంగా జరుపుతున్న ఆందోళనలను అప్రకటితంగానే ప్రభుత్వం నిరోధిస్తుందన్నారు. ఇప్పటి ఈ జీవో నెంబర్ 1ద్వారా ప్రజల, ప్రతిపక్షాల గొంతుకను అధికారికంగా నొక్కివేసే చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాము. అప్రజాస్వామిక జీవో నెంబర్ 1ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసే వరకు ప్రతిపక్షాలు, ప్రజాతంత్ర వాదులు, హక్కుల సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలన్నారు.

చీకటి జీఓలతో ప్రజాస్వామ్యానికి తూట్లు: ఆంజనేయులు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి వస్తోన్న ప్రజాధరణను ఓర్చుకోలేక జగన్ రెడ్డి ప్రభుత్వం సభలు, సమావేశాలు, రోడ్ షోలను నియంత్రిస్తూ చీకటి జీఓలు తెచ్చి ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారని సత్తెనపల్లి మాజీ శాసనసభ్యులు వైవీ ఆంజనేయులు ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ముందుగా జీఓ నెం.1 కాపీని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రతిమకు అందజేశారు. తదనంతరం జీఓ ప్రతులను పార్టీ శ్రేణులతో కలిసి తగులబెట్టి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ అర్ధరాత్రి విడుదల చేసిన జీఓతో ప్రతిపక్ష రాజకీయ పార్టీ నాయకుల గొంతు నొక్కాలని చూస్తున్నారన్నారు. ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్న ప్రభుత్వం పోలీసు భద్రతా వలయాల మధ్య కాలం గడుపుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యంపై ఏ మాత్రం నమ్మకం లేని ముఖ్యమంత్రి ప్రతిపక్ష పార్టీల కార్యకలాపాలను బలవంతంగా నియంత్రించడానికే రోడ్ షోలు, బహిరంగ సభలపై నిషేధాన్ని విధిస్తున్నారన్నారు. టీడీపీ జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు నారా లోకేశ్ పాదయాత్ర ప్రారంభం కాబోతున్న తరుణంలో ఇలాంటి చీకటి జీఓలతో కట్టడి చేయలేరన్నారు. ఇలాంటి జీఓల వల్ల జగన్ ప్రభుత్వం మరింతగా ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటుందని చెప్పారు. కార్యక్రమంలో భీమినేని వందనాదేవి, చౌట శ్రీనివాసరావు, ఆళ్ల సాంబయ్య, బత్తుల చంద్రశేఖర్, కటకం రామకృష్ణ, ఆళ్ల అమరేశ్వరరావు, బత్తుల నాగేశ్వరరావు, పల్లపాటి పెద్దిరాజు, జొరిగె శ్రీను, పొట్ల ఆంజనేయులు, మార్కెట్ రాజు, గద్దె అప్పారావు పాల్గొన్నారు.

పింఛనుదారులకు అండగా వైసీపీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: అవ్వా తాతలకు, వితంతు, వికలాంగ పింఛనుదారులకు వైసీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా అన్నారు. పాతగుంటూరు కాపు భవన్‌లో బుధవారం 8వ డివిజన్‌లోని పింఛనుదారులకు 'వైఎస్సార్ పెన్షన్ కానుక' కార్యక్రమం ద్వారా పెరిగిన పింఛను రూ.2750 అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ వృద్ధులు, వితంతు, వికలాంగులను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, వైసీపీ ప్రభుత్వంలోనే సీఎం వైఎస్ జగన్ ప్రతి సంవత్సరం పెన్షన్ పెంచుకుంటూ వారికి ఆర్థిక ఆసరా అందిస్తున్నట్లు తెలిపారు.

అవ్వ తాతల మనసులో జగనన్న మహనీయుడు

నూతన పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి

విశాలాంధ్ర-తాళ్లూరు : మాట ఇచ్చి పెన్షన్ పెంచుకుంటూ పోతూ అవ్వ తాతల మనసులో స్థానం సంపాదించిన మహ నీయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 2023 జనవరి నుండి నూతనంగా మంజూ రు చేయబడిన 184 మంది పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రతిపక్ష హోదాలో జగన్మోహన్‌రెడ్డి అవ్వ తాతలకు అందించే పెన్షన్ వెయ్యి రూపాయల నుండి 2000 కు పెంచుతానని చెప్పడంతో అప్పటి ప్రభుత్వం ఎన్నికలకు ముందు పెన్షన్లు రెండు వేలకు పెంచిందని ఇది జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన వాగ్దాన ఫలితమేనని అన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో పెన్షన్ను 3000 వరకు పెంచుకుంటూ పోతానని హామీ ఇచ్చి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేకున్నప్పటికీ, కరోనా విపత్కర పరిస్థితుల్ని తట్టుకొని ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు 2,750 పెన్షన్ అందిస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. గతంలో 30 లక్షలు వరకు మాత్రమే ఉన్న పెన్షన్ దారులు నేడు 64 లక్షలకు పైగా చేరుకున్నారని, వీరి కొరకు 1789 కోట్ల రూపాయల నిధులు వెచ్చి స్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా పెన్షన్ కొరకు అర్హత సాధించిన వారికి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు మండల వైసీపీ ఇన్చార్జ్ మద్దిశెట్టి రవీంద్ర ,జడ్పిటిసి మారం వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఎడమ కంటి వెంకటేశ్వరరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు కరిముల్లా, ఎంపీడీవో కే.యుగ కీర్తి, తాసిల్దార్ రామ్మోహన్ రావు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఉపసర్పంచులు పాల్గొన్నారు.

హమాలీల కూలి రేట్లు పెంచండి

విశాలాంధ్ర-పెద కూరపాడు రూరల్ : ప్రజా పంపిణీ వ్యవస్థ లో పనిచేస్తున్న సివిల్ సప్లయూస్ ముఠా కార్మికులకు కూలి రేట్లు పెంచాలని సీపీఐ పెదకూరపాడు నియోజకవర్గ కార్యదర్శి, ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ పిలుపులో భాగంగా పెదకూరపాడు బియ్యం గౌడౌన్ వద్ద బుధవారం నల్లరిబ్బన్లతో నిరసన వ్యక్తం చేశారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ, కూలి రేట్లు అగ్రిమెంటు కాలపరిమితి ముగిసినా, నూతన అగ్రిమెంట్ చేయలేదన్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శి పరగటి రాజు మాట్లాడుతూ, యాజమాన్యం చొరవ తీసుకొని కూలి రేట్లు పెంచాలని కోరారు. ఏఐటీయూసీ హమాలీల మండల కార్యదర్శి టి.ప్రసాదు, శేఖరు, నాగేశ్వరరావు, సుధాకర్, యెహోవా, కొండలు, రాజారత్నం, సాంబశివరావు, అనిల్, యాకోబు, ప్రభుదాస్ పాల్గొన్నారు.

ఏపీలో రాజారెడ్డి రాజ్యాంగం

ప్రకాశం జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ధ్వజం

యువశక్తి కార్యక్రమ పోస్టర్‌ను విడుదల చేస్తున్న రియాజ్ తదితరులు

విశాలాంధ్ర-ఒంగోలు : ఆంధ్ర రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కాకుండా రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతుందని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ అన్నారు. ఒంగోలు లోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయం లో ప్రెస్ నిర్వహించడం జరిగింది, ఈ సందర్బంగా ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ గారు మాట్లాడుతూ పాదయాత్ర లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకాన్ని దగా చేసిన ముఖ్యమంత్రి ఈ జగన్ రెడ్డి అని,కాపులను ఓటు బ్యాంకుగా వాడుకొని ఆ సామాజిక వర్గాన్ని నట్టేట ముంచిన ముఖ్యమంత్రి ఈ జగన్ రెడ్డి,అలాంటి ఈ సమయం లో ఈ కాపు మంత్రులు వారి ముఖ్యమంత్రి ప్రశ్నించాల్సింది పోయి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి లో ముందు లేదు కానీ ఆంధ్ర రాష్ట్ర మంత్రులు తిట్టడంలో వాడే భాష మాత్రం రోజురోజుకీ అభివృద్ధి చెందుతుందని, ఇటువంటి ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడం ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు దౌర్భాగ్యమని, ప్రశ్నించే వారి మీద కేసులు పెట్టటమే పనిగా పెట్టుకున్నారని, ఇటీవల రాష్ట్రంలో జరిగిన కొన్ని పరిణామాలను బూచిగా చూపి ర్యాలీలను, బహిరంగ సభలను నిషేధించడం ఎంతవరకు సమంజసం అని, ఆంధ్ర రాష్ట్రంలో అమలవుతుంది భారత రాజ్యాంగమ లేక రాజారెడ్డి రాజ్యాంగమ అని ఎద్దేవా చేశారు, అలానే శ్రీకాకుళంలోని రణస్థలంలో ఈ నెల 12న జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అధ్యక్షతన జరగబోయే యువశక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు తరలిరావాలని, కార్యక్రమాన్ని యొక్క పోస్టర్ని విడుదల చేసారు.ఈ కార్యక్రమం లో అద్దంకి జనసేన పార్టీ ఇంచార్జ్ కంచర్ల శ్రీకృష్ణ, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల,రాయని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కనిగిరి : గూగుల్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఆవరణలో శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ 214 జయంతి వేడుకలను బుధవారం వైభవంగా జరిగాయి. శ్రీకృష్ణ దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు దోసపాటి నరసయ్య, సాక్షమ్ అధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాసులు, దివ్యాంగులు లూయిస్ పటానికి పూలమాలలు వేసి ఆయన సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. నరసయ్య మాట్లాడుతూ ప్రపంచ అంధులకు జ్ఞాన కవాటాలను ప్రసాదించిన మహనీయుడు, ఎన్నో చీకటి జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడు జయంతిని జరుపుకోవడం ఎంతో ఆనందకరమని అన్నారు. తదనంతరం అందులకు బస్సు పాసులు, చేతి కర్రలు దుప్పట్లు పంపిణీ చేశారు. సాక్ష్యం అధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ రోజు ప్రపంచ అంధులకు అన్ని రకాల పుస్తకాలు, పత్రికలు ఆలిపిలోనే వస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఎలమందయ్యా, కార్యదర్శిరెడ్డి సంధ్య, అంధుల అధ్యక్షుడు ఎం బాలయ్య, దివ్యాంగుల సంస్థ అధ్యక్షులు పి వెంకటేశ్వర్లు, చీరల మాల్యాద్రి, ఏల్చూరి నరేంద్ర, నారాయణమ్మ, అంధులు తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ నుంచి చేనేతను మినహాయించండి

విశాలాంధ్ర-మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘ క్యాలెండర్‌ను మంగళగిరి వేములపల్లి శ్రీకృష్ణ భవన్‌లో చేనేత సంఘ కార్యాలయంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, చేనేత పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయిం దని, ఆకలి చావులు ఆత్మహత్యలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. రంగులు, నూలు, రసాయనాలు, ధరలు విపరీతంగా పెరిగిన కారణంగా సహకార సంఘాలు మాస్టర్ వీవర్లు కార్మికులకు ఉపాధి చూపించలేని పరిస్థితి ఉందన్నారు. జీఎస్టీ నుంచి చేనేతను మినహాయించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్‌లో కేంద్రం రూ.10 వేల కోట్లు, రాష్ట్రం రూ.2 వేల కోట్లు కేటాయించాలని ఆప్కో సంస్థ ద్వారా చేనేత వస్త్రాలను మాత్రమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మంగళగిరి వస్త్ర ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు జొన్నాదుల వరప్రసాద్(మణి), చేనేత వస్త్ర విక్రయదారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పెండెం శివరాం, కాసుల రవి, చేనేత పరిరక్షణకు కమిటీ కోశాధికారి పొట్లాబత్తుని లక్ష్మణరావు, చిన్ని తిరుపతయ్య, పాల్గొన్నారు.

చీకటి జీఓను ఉపసంహరించాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : చంద్రబాబు నాయుడు, లోకేశ్‌కు వస్తున్న ప్రజా ఆదరణ చూసి వైసీపీకి వణుకు పుట్టి చీకటి జీఓ తీసుకువచ్చి బ్రిటీష్ సామ్రాజ్యవాదుల్లాగా వ్యవహరిస్తున్నారని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ, కందుకూరులో జన ప్రవాహం చూసి ఓర్వలేక జీవో 1 తీసుకొచ్చారని ఆరోపించారు. ఈ నెల 27 నుంచి లోకేశ్ యువగళం పేరుతో కుప్పం నుంచి ఇచ్చాపురం వరకు 400 రోజులు 4000 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేపడుతుంటే దురుద్దేశంతో చీకటి జీవో తీసుకొచ్చారన్నారు. తక్షణమే జీవోను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. దారా దాసు, ఢిల్లీ బెజ్జం రామకృష్ణారావు, ఇట్టా భాస్కర్, మండవ గోపాలరావు, కంచర్ల శివప్రసాద్ రావు, చాంద్ బాషా, బండి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల నాయకుల నిరసన

విశాలాంధ్ర-చీరాల : ఏపీలో వైసీపీ ప్రభుత్వం నియంత పాలనా కొనసాగిస్తూ ఇష్టా రీతిగా జీవోలను విడుదల చేస్తుందని ఇటీవల బహిరంగ సభలను నిషేధిస్తూ జీవో నెంబర్ ఒకటిని విడుదల చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తక్షణమే జీవో నంబర్1ను రద్దు చేయాలని ప్రజాసంఘాలు సీపీఎంనాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధవారం పట్టణంలోని స్థానిక గడియారస్తంభం సెంటర్లో సిపిఎం,ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం బహిరంగ సభలు, ర్యాలీలను నిషేధిస్తు తీసుకు వచ్చిన జీ.ఓ.నెంబర్ 1ను రద్దు చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమం నిర్వహించి జీఓ ప్రతులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు నిర్వహించిన పాదయాత్రలు, ర్యాలీలు, బహిరంగ సభలను ఏమనాలి అని ప్రశ్నించారు. ప్రజావ్యతిరేక విధివిధానాలను అవలంభిస్తూ ప్రజలలో వచ్చే వ్యతిరేకత నోరు నొక్కడానికే ఈ జీ. ఓ తెచ్చారు అన్నారు. సభలు నిర్వహించుకోవడం, నిరసన వ్యక్తం చేసుకోవడం రాజ్యాంగం కల్పించిన హక్కులు అని గుర్తు చేశారు. చట్టవిరుద్ధంగా తెచ్చిన జీఓను వెంటనే రద్దుచేయాలని లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ ప్రతులను దగ్ధం చేసారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి నలతోటి బాబూరావు, పి.కొండయ్య, బలహీన వర్గాల సమాఖ్య నాయకులు గోశాల ఆశీర్వాదం, చీరాల పట్టణాభివృద్ధి కమిటీ నాయకులు శీలం రవి, సమాజ్ వాదీ పార్టీ నాయకులు సయ్యద్ బాబు, బహుజన సమాజ్ వాదీ పార్టీ నాయకులు సిర్రా భగత్‌సింగ్, పట్టణ పౌరసంఘాల సమాఖ్య నాయకులు డి.నారపరెడ్డి, ఎస్.ఎఫ్ఐ నాయకులు భూదాటి వెంకట్ కుమార్, బి.సుబ్బా రావు, ఐ.వి.ప్రసాద్, కుంచాల రాజాలు ఉన్నారు.

బ్రెయిలీ చిరస్మరణీయులు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: అంధులకు విద్యాదానం చేసిన మహనీయులు బ్రెయిలీ చిరస్మరణీయులని, ఐక్యరాజ్యసమితి ప్రపంచ దేశాలన్నిటికి లూయిస్ బ్రెయిలీ జయంతిని బ్రెయిలీ డే గా జరపవలసిందిగా ఆదేశాలు ఇచ్చినట్లు సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి పేర్కొన్నారు. బుధవారం 214వ లూయిస్ బ్రెయిలీ జన్మదినాన్ని పురస్కరించుకొని విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్ జెండర్స్, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, సంయుక్త సంచాలకులు సిహెచ్ సువార్త ఆధ్యక్షతన బృందావన్ గార్డెన్స్ లోని విభిన్న ప్రతిభావంతుల వసతి గృహ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి, చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 8 వేల వరకు అంధులు వున్నారని, వీరికి అడ్వాన్స్ టెక్నాలజీ ద్వారా బ్రెయిలీ లిపి ఉన్న ల్యాప్ టప్ లను అందించడం జరుగుతుందని, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఉచిత కంటి పరీక్షా కేంద్రాల ద్వారా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఎవరు ఆత్మనూన్యతా భావంతో ఉండాల్సిన అవసరం లేదని తల్లి తండ్రులకు, పిల్లలకు సూచిస్తున్నానన్నారు. వీరు ఎవరి కంటే తక్కువ కాదని, సమాజంలో వీరి పట్ల వివక్ష లేదని, అందరికన్నా చాలా కష్టంతో, ఎవరు చేయలేని పనులు కూడా సాధించగల సత్తా అంధులలో ఉందని, దీన్ని సమాజం గుర్తించి వారికి ఇవ్వవలసిన సపోర్ట్ ఇస్తే వారి కుటుంబానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతా రన్నారు. వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు బయోమెట్రిక్, ముఖ ఆధారిత హాజరు నుండి మినహాయింపు ఇవ్వాలని, జిల్లాలో బ్లైండ్ హెూమ్, కమ్యూనిటీ హాల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని, కంప్యూటర్ ట్రెనింగ్, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సంయుక్త కలెక్టర్‌ని కోరారు. కార్యక్రమంలో ఇడీ ప్రేమ కుమారి పాల్గొన్నారు.

ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలి

విశాలాంధ్ర - బాపట్ల : గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించే బాధ్యత డిజిటల్ అసిస్టెంట్లపై ఉందని జిల్లా కలెక్టర్ కె. విజయకృష్ణన్ స్పష్టం చేశారు. సంతమాగులూరు, నగరం మండలాలలోని సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లతో బుధవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో సచివాలయాల సిబ్బంది నిర్లిప్తంగా వ్యవహరించరాదని హెచ్చరించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలన్నింటిపై కనీసం అవగాహన ఉండాలన్నారు. అలాగే ప్రభుత్వ సేవలన్నింటిని ప్రజలకు అందించే బాధ్యత డిజిటల్ అసిస్టెంట్లపై ఉందన్నారు. ప్రపంచదేశాలలో ఎక్కడాలేని విధంగా గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. ప్రజల వద్దకే పరిపాలన వ్యవస్థను తీసుకురావడానికి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. వాలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలపై సర్వేలు చేయించడం, అర్హులైన వారిని గుర్తించి పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం నుంచి జారీచేసే జనన, మరణ, వివాహ, నివాస, కుల ధృవీకరణ పత్రాలు సకాలంలో పౌరులకు అందించాలని కలెక్టర్ తెలిపారు. విద్యుత్ బిల్లుల చెల్లింపులు సచివాలయాలలోనే జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. సచివాలయాలలో ఉద్యోగం పొంది ప్రజలకు సేవలందించకుండా ఏమి చేస్తున్నారని పలువురిని నిలదీశారు. పౌరులతో మంచిగా మెలగాలని, మీ పనితీరు మార్చుకుని, మంచిపేరు పొందాలన్నారు. సకాలంలో సచివాలయాలకు చేరాలని, పనివేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. పరిపాలన వ్యవస్థ, ప్రభుత్వ సేవలన్నీ సచివాలయాల ద్వారానే జరుగుతున్నందున నిబద్ధతతో పనిచేయాలని డిజిటల్ అసిస్టెంట్లకు ఆమె మార్గనిర్దేశం చేశారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళల జీవనోపాధికి రుణాలు ఇవ్వాలి

పాడుపు మహిళల జీవనోపాధి వృద్ధికి అవసరమైన యూనిట్లను అధికారులు తక్షణమే గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ కె. విజయకృష్ణన్ ఆదేశించారు. డీఆర్డీఏ అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెరటికోళ్ల పెంపకం, డెయిరీఫాం, గొర్రెలు, మేకల పెంపకానికి అధికంగా రుణాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 25 మండలాలు ఉండగా ఒక్కో మండలం పరిధిలో 500 పెరటికోళ్ల యూనిట్లు మంజూరు చేయించాలన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా 2,500 గేదెల యూనిట్లు స్థాపించేలా చూడాలన్నారు. మేకలు, గొర్రెలు, పొటేళ్ల యూనిట్లు మరో 2,500 మంజూరు చేయించాలన్నారు. యూనిట్లు సత్వరమే విడుదల చేస్తే పాడుపు మహిళలు త్వరగా లబ్ధిపొందే వెసులుబాటు ఉంటుందన్నారు. జనవరి మాసంలో 305 గేదెల యూనిట్లు పంపిణీకి సిద్ధంగా ఉన్నామని అధికారులు కలెక్టరు దృష్టికి తెచ్చారు. బడుగు వికాసం పథకం కింద జిల్లాలో 625 యూనిట్లు స్థాపించాలన్నారు. 910 దరఖాస్తులు రాగా 206 మందికి వివిధ రకాల యూనిట్లు గ్రౌండింగ్ చేయడానికి బ్యాంకులు అనుమతించడంపై ఆరాతీశారు.

6, 7 తేదీల్లో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: స్థానిక బృందావన్‌గార్డెన్స్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో ఈ నెల 6,7 తేదీలలో జరుగే రాష్ట్ర అథ్లెటిక్ పోటీలలో గెలిచిన ప్రథమ, ద్వితీయ స్థానములలో వచ్చిన వారు జాతీయ స్థాయిలో జరుగు పోటీలకు అర్హులని మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్.లాల్‌వజీర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లాల్ వజీర్ మాట్లాడారు. రాష్ట్ర స్థాయిలో పాత 13 జిల్లాల నుంచి సుమారు 600 మంది క్రీడాకారులు పాల్గొంటారని పేర్కొన్నారు. పురుష క్రీడాకారులకు ఏపీ రాష్ట్ర పెన్షనర్ల కార్యాలయంలోను, స్త్రీలకు ఎన్టీఆర్ స్టేడియం సమీపంలోని గెస్ట్‌హౌస్‌లో వసతి కల్పించినట్లు చెప్పారు. విజేతలకు సర్టిఫికెట్స్, మెడల్స్, ఓవరాల్ ఛాంపియన్‌షిప్, మెన్స్ ఛాంపియన్‌షిప్, ఉమెన్ ఛాంపియన్‌షిప్‌లకు బహుమతులు ఉంటాయని లాల్‌వజీర్ వివరించారు. మార్చ్ ఫాస్ట్‌కు ప్రథమ, ద్వితీయ బహుమతి ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి వివి సుబ్బారావు, నాగేంద్రప్ప, కాలేషావలి, చట్టు కోటేశ్వరరావు, నజీర్ తదితరులు ఉన్నారు.

హెచ్‌ఐవీ రోగులకు పండ్లు, నిత్యావసరాలు

విశాలాంధ్ర, వినుకొండ: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సీపీఐ ఎంఎల్ లేబరేషన్ పార్టీ తరపున బుధవారం హెచ్ఐవి పేషెంట్లకు పండ్లు, నిత్యవసర సరుకులు పంచిపెట్టారు. లేబరేషన్ పార్టీ పట్టణ కార్యదర్శి చిదంబరం , సహాయ కార్యదర్శి షేక్ మొహమ్మద్ రఫీ , ఏఐసిసిటియు కార్మిక సంఘం అధ్యక్షులు భాస్కర్, కార్యదర్శి ఫిరోజ్ మరియు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

రోగికి ఆసుపత్రిలో పింఛన్ అందజేత

విశాలాంధ్ర, వినుకొండ: పట్టణంలోని 27వ వార్డు పరిధిలో నివసించే షేక్ లాల్బి అనారోగ్యంతో బాధపడుతూ నరసరావుపేట లోని శ్రీ దత్త హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న10 వ సచివాలయం అడ్మిన్ పి..ఆదిలక్ష్మి స్వయంగా వృద్ధురాలు వద్దకు వెళ్లి వైయస్సార్ పెన్షన్ నగదు 2750 అందజేశారు. ఆమె చేసిన ఈ సహాయం పట్ల వార్డు సచివాలయ సిబ్బంది , వాలంటీర్లు, మరియు 27 వ వార్డ్ సచివాలయ కన్వీనర్ షేక్ మౌలాలి ఆమెను అభినందించారు.

యోగాతో అనారోగ్యానికి చెక్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: కలెక్టరేట్‌లోని శంకరన్ సమావేశ మందిరం లో బుధవారం ఉద్యోగులకు యోగా శిక్షణ నిచ్చారు. హృషికేష్‌లో తర్ఫీదు పొందిన యోగా మాస్టర్ల శిక్షణ అందించారు. అనంతరం సంయుక్త కలెక్టర్ రాజ కుమారి మీడియాతో మాట్లాడుతూ కలెక్టర్ చొరవతో ఉద్యోగులకు యోగా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 40 సంవత్సరాలు దాటిన తరువాత రక్తపోటు, డయాబెటిస్, హైపెర్ టెన్షన్, బ్యాక్ పెయిన్, స్పాండిలైటిస్ వంటి అనారోగ్య సమస్యలు వస్తుంటాయని, వాటి నుండి ఉపశమనం కల్పించడానికి యోగ ఒక మంచి సాధనంగా ఎంచుకొని ప్రతి రోజు శిక్షణ తరగతులు చేపట్టడం జరుగుతుం దని తెలిపారు. డీఆర్వో చంద్రశేఖర రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్ నాయుడు, డీఆర్డీఏ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్లు హరిహరనాథ్, యుగంధర్ కుమార్, ల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, డి యంఅండ్‌హెచ్‌ఓ డా.సుమయాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

శివారు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తూర్పు నియోజకవర్గంలోని పాతగుం టూరు శివారు ప్రాంతాలను అభివృద్ధి చేయటానికి ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్టు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా తెలిపారు. బుధవారం 3వ డివిజన్ సుద్దపల్లిడొంక, ప్రగతినగర్‌లో 'గడపగడపకు మన ప్రభుత్వం'కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రగతినగర్‌లో సైడు కాల్వలు, రోడ్లు లేకపోవటంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు. తాగునీరు కూడా పూర్తి స్థాయిలో కుళాయిలు లేకపోవటంతో ట్యాంకర్ల సరఫరా అదనంగా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. స్పందించిన ముస్తఫా మాట్లాడుతూ ప్రగతినగర్‌లో గతంలో కన్నా రెండేళ్ళ నుంచి కచ్చారోడ్లు, విద్యుత్ సౌకర్యం, కొన్ని వీధుల్లో కుళాయిలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. దశలవారీగా మౌళిక సదుపాలయాలు కల్పించి పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు వంటి సౌకర్యాలను కూడా ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకుంటామన్నారు. కాల్వలు, రోడ్లు, తాగునీరు సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జీఎంసీ అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్ పోలవరపు జ్యోతి, నూరి ఫాతిమా, డిప్యూటీ మేయర్ షేక్.సజీల, శివాలయం చైర్మన్ మాదాసు మాధవ, కార్పొరేటర్లు మహమూద్, ఆబీద్, షేక్.మీరావలి, వైసీపీ నాయకులు వెంకటేశ్వరరావు, రాచమంటి భాస్కరరావు, తోట ఆంజనేయులు, స్వర్ణలత తదితరులు ఉన్నారు.

'విజ్ఞాన్స్' అధ్యాపకుడికి జాతీయ స్థాయి పేటెంట్

విశాలాంధ్ర-గుంటూరు: విజ్ఞాన్స్ యూనివర్సిటీ లోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ప్రొఫెసర్ గోమతం మోహనాచార్యులకు జాతీయస్థాయి పేటెంట్ మంజూరైందని వైస్ చాన్స్‌లర్ కార్యాలయం బుధవారం తెలియజేసింది. 'లాంగ్-టర్మ్ ఎడ్యుకేషనల్ ప్రాక్టీసెస్ ఇన్ ఇండియన్ క్లాస్‌రూమ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రెనింగ్ ప్రోగ్రామ్స్' అనే అంశంపై పరిశోధన చేసినందుకు ప్రముఖ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీస్ ఇండియన్ అథారిటీ పేటెంట్‌ను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిందని వెల్లడించింది. విజన్ 2030 ఆధారంగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించేదిశలో తరగతి గదిలో నిర్వర్తించాల్సిన భాష పాఠ్య ప్రణాళికలు, ఆచరణాత్మక తీరు తెన్నుల స్వరూప స్వభావాలను వివరించడం వలన పేటెంట్ లభించిందని తెలియజేసింది. పేటెంట్ రూపకల్పనలో జి.నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, విద్యా జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ కళాశాలలోని అధ్యాపకులతో ఇండియన్ పేటెంట్‌ను పొందారని పేర్కొంది.